# ముండకోపనిషత్తు

**– డా. ఆకెళ్ళ విభీషణశర్మ**

**ఉపోద్ఘాతము :**

అథర్వణ వేదంలో ఆత్మజ్ఞానాన్ని చాలా మనోజ్ఞంగా ప్రతిపాదించే ముండకోపనిషత్తు ఉన్నది. **"సత్యమేవజయతే"** అన్న మహోన్నత సూక్తి ఇందులోనిదే. బ్రహ్మజ్ఞానాన్ని పొందడానికి ఏం చేయాలో, ఎలాంటి భావనలుండాలో తెలియజేసింది. పరా, అపరావిద్యల గురించి స్పష్టతనిచ్చే ఉపనిషత్తు. ఇందులో మూడు ముండకాలు (అధ్యాయాలు) ఉన్నాయి. ఈ ఉపనిషత్తును అంగిరస మహర్షి, శునకమునికి చెప్పాడు. ఈ ఉపనిషత్తు అధ్యయనంవల్ల శాశ్వతానందం, పరమాత్మ సాక్షాత్కారం కలిగుతాయి.

ప్రథమ ముండకంలో పరా, అపరా విద్యల వివరణతో పాటు బ్రహ్మము యొక్క జగత్కారణత్వం విశ్లేషించబడింది. అక్షరమును అంటే బ్రహ్మమును తెలియజేసేది పరావిద్య. ఇక ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదం అలాగే శిక్ష, కల్పం, వ్యాకరణం, నిరుక్తం, ఛందస్సు, జ్యోతిషం అనే ఆరు వేదాంగాలు అపరావిద్యకు సంబంధించినవి. జ్ఞాన, కర్మేంద్రియాల ద్వారా అందనిది, శాశ్వతమైన బ్రహ్మము సృష్టికి మూలకారణం. సాలెపురుగు తనలోనుండి సాలె గూడు బయటకు తీసి, తిరిగి తనలోనికి గ్రహిస్తుంది. అలా పరమాత్మ నుండి వచ్చిన సృష్టి అంతా ప్రళయంలో పరమాత్మలోనే లీనమవుతుంది.

పరాపర విద్యలకు ఫలాలైన సంసార మోక్షాల నిచ్చే, 'బ్రహ్మము' జగత్కారణం. కర్మలచేత మోక్షం లభించదు. ఆత్మజ్ఞానంవల్ల సిద్ధించే మోక్షానికి కర్మలు ఆధారం. ఈ సత్యాన్వేషణకు బ్రహ్మనిష్ఠుడైన గురువును ఆశ్రయించాలి. గరువు ద్వారా అక్షరుడైన పరమాత్మ జ్ఞానం పొందాలి.

రెండవ ముండకం బ్రహ్మము సర్వసృష్టి కారణమని స్పష్టపరుస్తోంది. అలాగే సత్యము, శాశ్వతమైన బ్రహ్మమునుండే జీవరాశి ఏర్పడుతోంది. బ్రహ్మమునందే తిరిగి సృష్టిలయమవుతుంది. ఎలాగైతే జ్వలిస్తున్న అగ్నిహోత్రంనుండి వేలాది నిప్పురవ్వలు వెదజల్లబడుతున్నాయి, తిరిగి మహాగ్నిలోలయమవుతున్నాయి. అలాగే సప్తసముద్రాలు, సప్తపర్వతాలు, పంచభూతాలు, కర్త వ్యాదులు పరమాత్మనుండి వెలువడటమేకాదు అవి మనుగడ సాధించినప్పుడు వాటిలో అంతరాత్మ గా పరమాత్మ ఉంటున్నాడని తెలుసుకొన్న జ్ఞాని, జీవించి ఉండగానే అజ్ఞానం నుండి విడుదలవుతున్నాడు. అంటే బ్రహ్మజ్ఞానికి జీవన్ముక్తి సిద్ధిస్తుంది.

జీవుడు బ్రహ్మమును విశ్వంలోపల చేతనాచేతనరూపంలో దర్శించాలి. సర్వజ్ఞుడు, సర్వవిదుడు అయిన ఆ పరమాత్మ చైతన్యవంతమైన హృదయకమలాకాశంలో ఉన్నాడన్న సత్యాన్ని తెలుసుకోవాలి. అప్పుడే ఆనంద, అమృత స్వరూపమైన ప్రకాశించే పరమాత్మను అంతటా దర్శించడం సులభమౌతుంది. కనుక, ఈవిశ్వం అంతటా ఉన్నది, సర్వోత్కృష్టమాన అమృతమైన బ్రహ్మమే. ఆ వ్యాప్తమైన బ్రహ్మమును తెలుసుకోవడానికి సాధనములైన సత్యం, తపస్సు, సరైన జ్ఞానం, బ్రహ్మచర్యాదులను ఆశ్రయించాలన్న ప్రభోధం ఈ ఉపనిషత్తులో ఉన్నది. అంతేకాదు కళ్ళతో చూడలేనిది, నోటితో వర్ణించలేనిది, ఇంద్రియాలతో, తపస్సుతో, కర్మలతో తెలుసుకోలేనిదైన జ్ఞానప్రసాదంతో బ్రహ్మమును నిరతరం దర్శించవచ్చు. ఇందుకు వెనుబలంగాశుద్ధమైన సత్త్వగుణం కూడా కలిగి ఉండాలి. అంతేకాకుండా ఆత్మ జ్ఞానాన్ని ఎవరు పొందుతారో చెప్పి, ఆత్మజ్ఞానాన్ని పొందినవారి మహిమాన్వితస్థితిని కూడా అభివర్ణించబడింది. శాస్త్రోక్త విధిలో శిరోవ్రతాన్నిపొందిన వారు బ్రహ్మవిద్యను పొందడానికి అర్హులవుతారని కూడా ఈ ఉపనిషత్తు తీర్మానించింది.

చివరగా ఈ ఉపనిషత్తు పరమాత్మ, జీవాత్మల అనన్యత్వాన్ని చెప్పిన తీరు అమోఘమైనది. జ్ఞానుల కర్మలు, విజ్ఞానమయమైన ఆత్మ – అన్నీ బ్రహ్మములో ఏకమవుతాయి. పూర్వమహర్షుల ద్వారా మనకు సంక్రమించిన ఈ బ్రహ్మ విచారం చక్కగా చెప్పిన ఈ ఉపనిషత్తు అధర్వణ వేదంలో మాండూక్య, ప్రశ్నఉపనిషత్తులతోపాటుగా అద్వితీయ స్థానాన్ని పొందింది.

స్వస్తి

# ముండకోపనిషత్

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఓం బ్రహ్మణే నమః**

**అథ ప్రథమముండకే ప్రథమః ఖండః**

ఓం బ్రహ్మాదేవానాం ప్రథమః సంబభూవ,
విశ్వస్య కర్తా భువనస్య గోప్తాస బ్రహ్మవిద్యాం
సర్వవిద్యాప్రతిష్ఠామథర్వాయ జ్యేష్ఠపుత్రాయప్రాహ ॥ ॥ 1 ॥

అథర్వణే యాం ప్రవదేత బ్రహ్మాఽథర్వాతాం
పురోవాచాంగిరే బ్రహ్మవిద్యామ్
స భారద్వాజాయ సత్యవహాయ ప్రాహ
భారద్వాజోఽఙ్గిరసే పరావరామ్ ॥ ॥ 2 ॥

శౌనకో హ వై మహాశాలోఽఙ్గిరసం విధివదుపసన్నఃపప్రచ్ఛ ।
కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతీతి ॥ ॥ 3 ॥

తస్మైస హోవాచ,
ద్వే విద్యే వేదితవ్యే ఇతి, హ స్మ
యద్బ్రహ్మవిదో వదంతి పరా చైవాపరా చ ॥ ॥ 4 ॥

తత్రాపరా ఋగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వవేదః
శిక్షా కల్పో వ్యాకరణం నిరుక్తం ఛందో జ్యోతిషమితి ।
అథ పరా యయా తదక్షరమధిగమ్యతే ॥ ॥ 5 ॥

యత్తదద్రేశ్యమగ్రాహ్యమగోత్రమవర్ణః
మచక్షుఃశ్రోత్రం తదపాణిపాదం ।
నిత్యం విభుం సర్వగతం సుసూక్ష్మం
తదవ్యయం యద్భూతయోనిం పరిపశ్యంతి ధీరాః ॥ ॥ 6 ॥

యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ
యథా పృథివ్యామోషధయః సంభవంతి ।
యథా సతః పురుషాత్కేశలోమాని
తథాఽక్షరాత్సంభవతీహ విశ్వం ॥ ॥ 7 ॥

తపసా చీయతే బ్రహ్మ తతోఽన్నమభిజాయతే ।
అన్నాత్ప్రాణో మనః సత్యం లోకాః కర్మసు చామృతం ॥ ॥ 8 ॥

యః సర్వజ్ఞః సర్వవిద్యస్య జ్ఞానమయం తపః ।
తస్మాదేతద్బ్రహ్మ నామ రూపమన్నం చ జాయతే ॥ ॥ 9 ॥

**ఇతి ముండకోపనిషది ప్రథమముండకే ప్రథమః ఖంధః**

**అథ ప్రథమముండకే ద్వితీయః ఖండః**

తదేతత్సత్యం మంత్రేషు కర్మాణి కవయో
యాన్యపశ్యంస్తాని త్రేతాయాం బహుధా  సంతతాని ।
తాన్యాచరథ నియతం సత్యకామా ఏష వః
పంథాః సుకృతస్య లోకే ॥ ॥ 1 ॥

యదా లేలాయతే హ్యర్చిః సమిద్ధే హవ్యవాహనే ।
తదాఽఽజ్యభాగావంతరేణాఽఽహుతీః ప్రతిపాదయేత్ ॥ ॥ 2 ॥

(ప్రతిపాదయేచ్ఛ్రద్ధయా హుతం)

యస్యాగ్ని హోత్రమదర్శమపౌర్ణమాస–
మచాతుర్మాస్యమనాగ్రయణమతిథివర్జితం చ ।
అహుతమవైశ్వదేవమవిధినా హుత–
మాసప్తమాంస్తస్య లోకాన్ హినస్తి ॥ ॥ 3 ॥

కాలీ కరాలీ చ మనోజవా చ
సులోహితా యా చ సుధూమ్రవర్ణా ।
స్ఫులింగినీ విశ్వరుచీ చ దేవీ
లేలాయమానా ఇతి సప్త జిహ్వాః ॥ ॥ 4 ॥

ఏతేషు యశ్చరతే భ్రాజమానేషు యథాకాలం
చాహుతయో హ్యాదదాయన్ ।
**తం నయంత్యేతాః** సూర్యస్య రశ్మయో యత్ర **(పాఠభేదః–తన్నయంత్యేతాః)**
దేవానాం పతిరేకోఽధివాసః ॥ ॥ 5 ॥

ఏహ్యేహీతి తమాహుతయః సువర్చసః
సూర్యస్య రశ్మిభిర్యజమానం వహంతి ।
ప్రియాం వాచమభివదంత్యోఽర్చయంత్యః
ఏష వః పుణ్యః సుకృతో బ్రహ్మలోకః ॥ ॥ 6 ॥

ప్లవా హ్యేతే అదృఢా యజ్ఞరూపా
అష్టాదశోక్తమవరం యేషు కర్మ ।

ఏతచ్ఛ్రేయో యేఽభినందంతి మూఢాః
జరామృత్యుం తే పునరేవాపి యంతి ॥ ॥ 7 ॥

అవిద్యాయామంతరే వర్తమానాః
స్వయం ధీరాః పండితంమన్యమానాః ।
జంఘన్యమానాః పరియంతి మూఢా
అంధేనైవ నీయమానా యథాంధాః ॥ ॥ 8 ॥

అవిద్యాయాం బహుధా వర్తమానా వయం
కృతార్థా ఇత్యభిమన్యంతి బాలాః ।
యత్కర్మిణో న ప్రవేదయంతి రాగా–
త్తేనాతురాః క్షీణలోకాశ్చ్యవంతే ॥ ॥ 9 ॥

ఇష్టాపూర్తం మన్యమానా వరిష్ఠం
నాన్యచ్ఛ్రేయో వేదయంతే ప్రమూఢాః ।
నాకస్య పృష్ఠే తే సుకృతేఽనుభూత్వేమం
లోకం హీనతరం వా విశంతి ॥ ॥ 10 ॥

తపఃశ్రద్ధే యే హ్యుపవసంత్యరణ్యే
శాంతా విద్వాంసో భైక్ష్యచర్యాం చరంతః ।
సూర్యద్వారేణ తే విరజాః ప్రయాంతి
యత్రామృతః స పురుషో హ్యవ్యయాత్మా ॥ ॥ 11 ॥

పరీక్ష్య లోకాన్ కర్మచితాన్ బ్రాహ్మణో
నిర్వేదమాయాన్నాస్త్యకృతః కృతేన ।

తద్విజ్ఞానార్థం స గురుమేవాభిగచ్ఛేత్
సమిత్పాణిః శ్రోత్రియం బ్రహ్మనిష్ఠం ॥ ॥ 12 ॥

తస్మై స విద్వానుపసన్నాయ సమ్యక్
ప్రశాంతచిత్తాయ శమాన్వితాయ ।
యేనాక్షరం పురుషం వేద సత్యం ప్రోవాచ
తాం తత్త్వతో బ్రహ్మవిద్యాం ॥ ॥ 13 ॥

**ఇతి ముండకోపనిషది ప్రథమముండకే ద్వితీయః ఖండః**

**అథ ద్వితీయ ముండకే ప్రథమః ఖండః**

తదేతత్సత్యం యథా సుదీప్తాత్పావకాద్విస్ఫులింగాః
సహస్రశః ప్రభవంతే సరూపాః ।
తథాఽక్షరాద్వివిధాః సోమ్య భావాః
ప్రజాయంతే తత్ర చైవాపియంతి ॥ ॥ 1 ॥

దివ్యోహ్యమూర్తః పురుషః సబాహ్యాభ్యంతరో హ్యజః ।
అప్రాణో హ్యమనాః శుభ్రోహ్యక్షరాత్పరతః పరః ॥ ॥ 2 ॥

ఏతస్మాజ్జాయతే ప్రాణో మనః సర్వేంద్రియాణి చ ।
ఖం వాయుర్జ్యోతిరాపః పృథివీ విశ్వస్య ధారిణీ ॥ ॥ 3 ॥

అగ్నిర్మూర్ధా చక్షుషీ చంద్రసూర్యౌ
దిశః శ్రోత్రే వాగ్వివృతాశ్చ వేదాః ।
వాయుః ప్రాణో హృదయం విశ్వమస్య పద్భ్యాం
పృథివీ హ్యేష సర్వభూతాంతరాత్మా ॥ ॥ 4 ॥

తస్మాదగ్నిః సమిధో యస్య సూర్యః
సోమాత్పర్జన్య ఓషధయః పృథివ్యాం ।
పుమాన్ రేతః సించతి యోషితాయాం
బహ్వీః ప్రజాః పురుషాత్సంప్రసూతాః ॥ ॥ 5 ॥

తస్మాదృచః సామ యజూంషి దీక్షా
యజ్ఞాశ్చ సర్వే క్రతవో దక్షిణాశ్చ ।
సంవత్సరశ్చ యజమానశ్చ లోకాః
సోమో యత్ర పవతే యత్ర సూర్యః ॥ ॥ 6 ॥

తస్మాచ్చ దేవా బహుధా సంప్రసూతాః
సాధ్యా మనుష్యాః పశవో వయాంసి ।
ప్రాణాపానౌ వ్రీహియవౌ తపశ్చ
శ్రద్ధా సత్యం బ్రహ్మచర్యం విధిశ్చ ॥ ॥ 7 ॥

సప్తప్రాణాః ప్రభవంతి తస్మా–
త్సప్తార్చిషః సమిధః సప్త హోమాః ।
సప్త ఇమే లోకా యేషు చరంతి ప్రాణా
గుహాశయా నిహితాః సప్త సప్త ॥ ॥ 8 ॥

అతః సముద్రా గిరయశ్చ సర్వేఽస్మా–
త్స్యందంతే సింధవః సర్వరూపాః ।
అతశ్చ సర్వాఓషధయో రసశ్చ
యేనైష భూతైస్తిష్ఠతే హ్యంతరాత్మా ॥ ॥ 9 ॥

పురుష ఏవేదం విశ్వం కర్మ తపో బ్రహ్మ పరామృతం ।
ఏతద్యో వేద నిహితం గుహాయాం
సోఽవిద్యాగ్రంథిం వికిరతీహ సోమ్య ॥ ॥ 10 ॥

**ఇతి ముండకోపనిషది ద్వితీయముండకే ప్రథమః ఖండః**

**అథ ద్వితీయ ముండకే ద్వితీయః ఖండః**

ఓం ఆవిః సంనిహితం గుహాచరం నామ
మహత్పదమత్రైతత్సమర్పితం ।
ఏజత్ప్రాణన్నిమిషచ్చ యదేతజ్జానథ
సదసద్వరేణ్యం పరం విజ్ఞానాద్యద్వరిష్ఠం ప్రజానాం ॥ ॥ 1 ॥

యదర్చిమద్యదణుభ్యోఽణు చ
యస్మిల్లోకానిహితాలోకినశ్చ ।
తదేతదక్షరం బ్రహ్మ స ప్రాణస్తదు వాఙ్మనః
తదేతత్సత్యం తదమృతం తద్వేద్ధవ్యం సోమ్య విద్ధి ॥ ॥ 2 ॥

ధనుర్గృహీత్వౌపనిషదం మహాస్త్రం
శరం హ్యుపాసానిశితం **సంధయీత** । (పాఠభేదః-సందధీత)
ఆయమ్య తద్భావగతేన చేతసా
లక్ష్యం తదేవాక్షరం సోమ్య విద్ధి ॥ ॥ 3 ॥

ప్రణవో ధనుః శరో హ్యాత్మా బ్రహ్మ తల్లక్ష్యముచ్యతే ।
అప్రమత్తేన వేద్ధవ్యం శరవత్తన్మయో భవేత్ ॥ ॥ 4 ॥

యస్మిన్ ద్యౌః పృథివీ చాంతరిక్షమోతం
మనః సహప్రాణైశ్చ సర్వైః ।

తమేవైకం జానథ ఆత్మానమన్యా వాచో
విముంచథామృతస్యైష సేతుః ॥ ॥ 5 ॥

అరా ఇవ రథనాభౌ సంహతా యత్ర నాడ్యః
స ఏషోఽన్తశ్చరతే బహుధా జాయమానః ।
ఓమిత్యేవం ధ్యాయథ ఆత్మానం స్వస్తివః
**పారాయ** తమసః పరస్తాత్ ॥॥ 6 ॥
**(పాఠభేదః-పరాయ)**

యః సర్వజ్ఞః సర్వవిద్యస్యైష మహిమా భువి. దివ్యే బ్రహ్మపురే
హ్యేష వ్యోమ్న్యాత్మా **ప్రతిష్ఠతః (పాఠభేదః-సంప్రతిష్ఠతః)**
మనోమయః ప్రాణశరీరనేతా ప్రతిష్ఠితోఽన్నే హృదయం
సంనిధాయ. తద్విజ్ఞానేన పరిపశ్యంతి ధీరా
ఆనందరూపమమృతం యద్విభాతి ॥ ॥ 7 ॥

భిద్యతే హృదయగ్రంథిశ్ఛిద్యంతే సర్వసంశయాః ।
క్షీయంతే చాస్య కర్మాణి తస్మిందృష్టే పరావరే ॥ ॥ 8 ॥

హిరణ్మయే పరే కోశే విరజం బ్రహ్మ నిష్కలం ।
తచ్ఛుభ్రం జ్యోతిషాం జ్యోతిస్తద్యదాత్మవిదో విదుః ॥ ॥ 9 ॥

న తత్ర సూర్యోభాతి న చంద్రతారకం
నేమా విద్యుతో భాంతి కుతోఽయమగ్నిః ।
తమేవ భాంతమనుభాతి సర్వం
తస్యభాసా సర్వమిదం విభాతి ॥ ॥ 10 ॥

బ్రహ్మైవేదమమృతం పురస్తాద్బ్రహ్మ పశ్చాద్బ్రహ్మ దక్షిణతశ్చోత్తరేణ ।
అధశ్చోర్ధ్వం చ ప్రసృతం బ్రహ్మైవేదం విశ్వమిదం వరిష్ఠం ॥ ॥ 11 ॥

## ఇతి ముండకోపనిషది ద్వితీయముండకే ద్వితీయః ఖండః

## అథ తృతీయ ముండకే ప్రథమః ఖండః

ద్వా సుపర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిషస్వజాతే ।
తయోరన్యః పిప్పలం స్వాద్వత్త్యనశ్నన్నన్యో అభిచాకశీతి ॥ ॥ 1 ॥

సమానే వృక్షే పురుషో నిమగ్నో-
ఽనీశయా శోచతి ముహ్యమానః ।
జుష్టం యదా పశ్యత్యన్యమీశ-
మస్య మహిమానమితి వీతశోకః ॥ ॥ 2 ॥

యదా పశ్యః పశ్యతే రుక్మవర్ణం
కర్తారమీశం పురుషం బ్రహ్మయోనిం ।
తదా విద్వాన్ పుణ్యపాపే విధూయ
నిరంజనః పరమం సామ్యముపైతి ॥ ॥ 3 ॥

ప్రాణో హ్యేష యః సర్వభూతైర్విభాతి
విజానన్ విద్వాన్ భవతే నాతివాదీ ।
ఆత్మక్రీడ ఆత్మరతిః క్రియావా-
నేష బ్రహ్మవిదాం వరిష్ఠః ॥ ॥ 4 ॥

సత్యేన లభ్యస్తపసా హ్యేష ఆత్మా
సమ్యగ్ జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యం ।

అంతఃశరీరే జ్యోతిర్మయో హి శుభ్రో
యం పశ్యంతి యతయః క్షీణదోషాః ॥ ॥ 5 ॥

సత్యమేవ జయతే నానృతం (**పాఠభేదః–జయతి**)
సత్యేన పంథా వితతో దేవయానః ।
యేనాక్రమంత్యృషయో హ్యాప్తకామా
యత్ర తత్సత్యస్య పరమం నిధానం ॥ ॥ 6 ॥

బృహచ్చ తద్దివ్యమచింత్యరూపం
సూక్ష్మాచ్చ తత్సూక్ష్మతరం విభాతి ।
దూరాత్సుదూరే తదిహాంతికే చ
పశ్యత్స్విహైవ నిహితం గుహాయాం ॥ ॥ 7 ॥

న చక్షుషా గృహ్యతే నాపి వాచా
నాన్యైర్దేవైస్తపసా కర్మణా వా ।
జ్ఞానప్రసాదేన విశుద్ధసత్వ–
స్తతస్తు తం పశ్యతే నిష్కలం ధ్యాయమానః ॥ ॥ 8 ॥

ఏషోఽణురాత్మా చేతసా వేదితవ్యో
యస్మిన్ప్రాణః పంచధా సంవివేశ।
ప్రాణైశ్చిత్తం సర్వమోతం ప్రజానాం
యస్మిన్విశుద్ధే విభవత్యేష ఆత్మా ॥ ॥ 9 ॥

యం యం లోకం మనసా సంవిభాతి
విశుద్ధత్త్వః కామయతే యాంశ్చ కామాన్ ।

తం తం లోకం జయతే తాంశ్చ కామాం-
స్తస్మాదాత్మజ్ఞం హ్యర్చయేద్భూతికామః ॥ ॥ 10 ॥

**ఇతి ముండకోపనిషది తృతీయముండకే ప్రథమః ఖండః**

**అథ తృతీయముండకే ద్వితీయః ఖండః**

ఓం స వేదైతత్పరమం బ్రహ్మ ధామ
యత్ర విశ్వం నిహితం భాతి శుభ్రం ।
ఉపాసతే పురుషం యే హ్యకామాస్తే
శుక్రమేతదతివర్తంతి ధీరాః ॥ ॥ 1 ॥

కామాన్ యః కామయతే మన్యమానః
స కామభిర్జాయతే తత్ర తత్ర ।
పర్యాప్తకామస్య కృతాత్మనస్తు
ఇహైవ సర్వే ప్రవిలీయంతి కామాః ॥ ॥ 2 ॥

నాయమాత్మా ప్రవచనేన లభ్యో
న మేధయా న బహునా శ్రుతేన ।
యమేవైష వృణుతే తేన లభ్య-
స్తస్యైష **ఆత్మా వివృణుతే** తనూం స్వాం ॥ ॥ 3 ॥
**(పాఠభేదః-ఆత్మా వృణుతే)**

నాయమాత్మా బలహీనేన లభ్యో
న చ ప్రమాదాత్తపసో వాప్యలింగాత్ ।
ఏతైరుపాయైర్యతతే యస్తు విద్వాం-
స్తస్యైష ఆత్మా విశతే బ్రహ్మధామ ॥ ॥ 4 ॥

సంప్రా ప్యైనమృషయో జ్ఞానతృప్తాః
కృతాత్మానో వీతరాగాః ప్రశాంతాః ।
తే సర్వగం సర్వతః ప్రాప్య ధీరా
యుక్తాత్మానః సర్వమేవావిశంతి ॥ ॥ 5 ॥

వేదాంతవిజ్ఞానసునిశ్చితార్థాః
సంన్యాసయోగాద్యతయః శుద్ధసత్త్వాః ।
తే బ్రహ్మలోకేషు పరాంతకాలే
పరామృతాః పరిముచ్యంతి సర్వే ॥ ॥ 6 ॥

గతాః కలాః పంచదశ ప్రతిష్ఠా
దేవాశ్చ సర్వే ప్రతిదేవతాసు ।
కర్మాణి విజ్ఞానమయశ్చ ఆత్మా
పరేఽవ్యయే సర్వే ఏకీభవంతి ॥ ॥ 7 ॥

యథా నద్యః స్యందమానాః సముద్రే–
ఽస్తం గచ్ఛంతి నామరూపే విహాయ ।
తథా విద్వాన్ నామరూపాద్విముక్తః
పరాత్పరం పురుషముపైతి దివ్యం ॥ ॥ 8 ॥

సయో హ వై తత్పరమం బ్రహ్మ వేద
బ్రహ్మైవ భవతి నాస్యాబ్రహ్మవిత్కులే భవతి ।
తరతి శోకం తరతి పాప్మానం గుహాగ్రంథిభ్యో
విముక్తోఽమృతో భవతి ॥ ॥ 9 ॥

తదేతదృచాఽభ్యుక్తం.
క్రియావంతః శ్రోత్రియా బ్రహ్మనిష్ఠాః
స్వయం జుహ్వత ఏకర్షిం శ్రద్ధయంతః
తేషామేవైతాం బ్రహ్మవిద్యాం వదేత
శిరోవ్రతం విధివద్యైస్తు చీర్ణం ॥ ॥ 10 ॥

తదేతత్సత్యమృషిరంగిరాః
ప్రోవాచ నైతదచీర్ణవ్రతోఽధీతే.
నమః పరమఋషిభ్యో నమః పరమఋషిభ్యః ॥ ॥ 11 ॥

**ఇతి ముండకోపనిషది తృతీయముండకే ద్వితీయః ఖండః**

**ఇత్యుపనిషత్**

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టువాంసస్తనూభిర్వ్యశేమ దేవహితం యదాయుః ।
స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।
స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**ఇత్యథర్వవేదీయ ముండకోపనిషత్సమాప్తః**